## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు అలర్ట్

హైదరాబాద్,నవంబర్13,(నిజం చెపుతాం) తెలంగాణ డీఎస్సీ స్పోర్ట్స్? కోటా అభ్యర్థుల ధ్రువపత్రాలను పున:పరిశీలించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నవంబర్? 20,21,22 వ తేదీల్లో సర్టిఫికెట్? రీవెరిఫికేషన్? చేయనుంది.కొంతమంది అభ్యర్థులు ఫేక్? సర్టిఫికెట్లు పెట్టి స్పోర్ట్స్? కోటాలో ఎంపికైనట్లుగా ఫిర్యాదులు రావడంతో విద్యాశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా చూడాలి

మూసాపేట,నవంబర్13 వరి ధా న్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసు కున్నారు. సంబంధిత ఐకేపీ అధికారులకు తగు సూచనలు చేశారు. కేంద్రాల్లో కొనుగోలు ఊపందు కుందని తెలిపారు.

సూర్యాపేట | గురువారం | 14-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 283 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అరెస్ట్ లతో భయపెట్టాలని చూస్తే

# మూర్ఖత్వమే

### లగచర్ల దాడి ఘటనను రేవంత్ రెడ్డి ఎలా మార్చారో చెప్పిన కేటీఆర్





హైదరాబాద్,నవంబర్13(నిజం చెపుతాం) వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారుల పైన దాడి చేసిన ఘటన తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది. లగచర్లలో ఫార్మా విలేజ్ కు సంబంధించి భూసేకరణకు సంబంధించి అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ తో పాటు అధికారుల పైన అక్కడ స్థానికులు దాడికి పాల్పడడంతో మొన్న ఉద్రిక్తత చోటు చేసుకున్న విషయం తెలిసిందే.రేవంత్ చేతగానితనం ఇది: కేటీఆర్ ఈ ఘటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ రెడ్డి ప్లాన్ చెప్పారు. ఎంత అణిచి వేస్తే అంత పోరాటం చేస్తామని, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గంలో ప్రజలు చేసిన తిరుగుబాటును బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించాలి అనే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని నిప్పులు చెరిగారు. ఇది బి ఆర్ ఎస్ పార్టీ పై జరుగుతున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.అరెస్ట్ లతో భయపెట్టాలని చూస్తే మూర?త్వమేపట్నం నరేందర్ రెడ్డి అరెస్టు ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలు తిరగబడుతుంటే వారిని అణిచివేయడం కోసం లగచర్లలో ప్రజాస్వామిక చర్యలకు దిగారని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు, అరెస్టులతో భయపెట్టాలని చూస్తే అది మూర?త్వమే అని ఆయన మండిపడ్డారు. పట్నం నరేందర్ రెడ్డిని, లగచర్లలో అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.మహేందర్ రెడ్డి తో మాట్లాడడమే నేరమా?లగచర్ల దాడి ఘటనను రేవంత్ రెడ్డి ఎలా మార్చాడో చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నేత పట్నం మహేందర్ రెడ్డి తో మాట్లాడడమే నేరమా అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజాస్వామిక విధానాల పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుంచి తాము ఎన్నో నిర్బంధాలను చూశామని ఇవి తమకు లెక్క కాదని కేటీఆర్ పేర్కొన్నారు.అరెస్టులతో లగచర్ల లడాయి ఆపలేరుమా పార్టీ నేత సురేష్‌తో మాట్లాడితేనే నేరమైతే.. పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేస్తారా? అంటూ ప్రశ్నించారు. అలాగైతే.. దేశాన్ని దోపిడీ చేస్తున్నాడని అదానిని రాహుల్ గాంధీ తిడుతున్నాడు మరి.. అదే అదానితో రాసుకుపూసుకు తిరుగుతున్న రేవంత్‌ని సీఎం పోస్టు నుంచి తప్పించాలా? వద్దా?అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్ చేశారు. అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని స్పష్టం చేశారు.

## తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..



- రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు తీవ్ర ఉత్కంఠతో ఉన్న సమయంలో రాష్ట్రపతి తెలంగాణ పర్యటన
- ప్రతి యేటా శీతాకాల విడిదిగా తెలంగాణకు రాష్ట్రపతి పర్యటించడం ఆనవాయితీ
- దేశ ప్రథమ పౌరురాలు పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పర్యవేక్షించింది

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు తీవ్ర ఉత్కంఠతో ఉన్న సమయంలో రాష్ట్రపతి తెలంగాణ పర్యటనకు రానుండడం చర్చనీయాంశంగా మారింది. అయితే రాష్ట్రపతి పర్యటన సాధారణ పర్యటనలో భాగంగా రానున్నారని తెలుస్తోంది.ప్రతి యేటా శీతాకాల విడిదిగా తెలంగాణకు రాష్ట్రపతి పర్యటించడం ఆనవాయితీ. శీతాకాల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు. దేశ ప్రథమ పౌరురాలు పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పర్యవేక్షించింది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఈ నెల 21, 22వ తేదీల్లో ఉండనుంది. రెండు రోజులపాటు హైదరాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో పోలీస్ శాఖ, హెూంశాఖ, ఆర్ అండ్ బీ శాఖ, అగ్నిమాపక శాఖలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష చేపట్టారు. రాష్ట్రపతి నిలయం.. రాజ్‌భవన్ వంటి ప్రాంతాల్లో పటిష్టమైన ఏర్పాట్లు, బందోబస్తుపై చర్చించారు.రాష్ట్రపతి పర్యటనను సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగానికి చెప్పారు

## వయనాడ్‌లో 60 శాతానికి పైగా పోలింగ్ నమోదు

- వయనాడ్ లోక్ సభ నుంచి కాంగ్రెస్ తరపున బరిలో ప్రియాంక గాంధీ
- 10 రాష్ట్రాల్లోని 31 అసెంబ్లీ స్థానాలకు కూడా ఈరోజే ఉపఎన్నికలు
- జార్ఖండ్‌లో ముగిసిన మొదటి దఫా అసెంబ్లీ ఎన్నికలు



వయనాడ్,నవంబర్13,(నిజం చెపుతాం) కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానం ఉప ఎన్నికకు సంబంధించి ఈరోజు పోలింగ్ జరిగింది. సాయంత్రం ఐదు గంటల వరకు 60 శాతానికి పైగా పోలింగ్ నమోదయింది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 10 రాష్ట్రాల్లోని 31 అసెంబ్లీ స్థానాలకు ఈరోజు ఉప ఎన్నికలు జరిగాయి. ఝార?ండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు గాను 43 నియోజకవర్గాలకు ఈ రోజు ఎన్నికలు జరిగాయి.ప్రధానంగా అందరి దృష్టి ప్రియాంక గాంధీ పోటీ చేసిన వయనాడ్ వైపు ఉంది. ఇక్కడ సాయంత్రం 5 గంటల వరకు 60.79 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసే సమయానికి చాలామంది ఓటర్లు ఓటు వేసేందుకు వరుసలో నిలుచున్నారు. వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ జరిగింది. పలుచోట్ల ఈవీఎం మెషీన్లలో స్వల్ప సమస్యలు తలెత్తాయి. ఇక, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 64.86 శాతం ఓటింగ్ నమోదైంది.వయనాడ్ లోక్ సభ స్థానంతో పాటు రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అసోంలో ఐదు, బిహార్‌లో నాలుగు, కేరళలో మూడు, మధ్యప్రదేశ్‌లో రెండు, మేఘాలయ, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకల్లో ఒక్కో సీటుకు నేడు ఉప ఎన్నికలు జరిగాయి.

## లగచర్ల దాడి ఘటన వెనుక బీఆర్ఎస్...

- దాడి ఘటన వెనుక బిఆర్ఎస్ పార్టీ ఉందని తెలంగాణ మంత్రులు ఆరోపణ
- కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదు: భట్టి విక్రమార్క
- భూములు కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తాం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క






హైదరాబాద్,నవంబర్13,(నిజం చెపుతాం) వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పైన, అధికారుల పైన దాడి చేసిన ఘటన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి ఘటన వెనుక బిఆర్ఎస్ పార్టీ ఉందని తెలంగాణ మంత్రులు ఆరోపిస్తున్నారు.తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ పార్టీ నేనని సంచలన ఆరోపణ చేశారు.కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదు: భట్టి విక్రమార్కకలెక్టర్ పై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు ఖండించలేదని ఆయన ప్రశ్నించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామని అనుకుంటున్నారో చెప్పాలని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. పది సంవత్సరాలు సీఎం గా పనిచేసిన కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని బట్టి విక్రమార్క నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన అక్కసుతో బిఆర్ఎస్ ఈ తరహా చర్యలకు దిగుతోందని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ బాధ్యతాయుతంగా లేదుబాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కేవలం అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే అడుగడుగున అడ్డుకునే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తుందని భట్టి విక్రమార్క అభిప్రాయం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నీచమైన కుట్రలుకొడంగల్ లో ఫార్మ విలేజ్ ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని చెప్పిన ఆయన గ్రామీణ ప్రాంతాలకు కూడా అభివృద్ధిని విస్తరింప చేయాలనే ఉద్దేశంతోనే అక్కడ ఫార్మా విలేజి ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఈ విధంగా వ్యవహరించలేదని కానీ బీఆర్ఎస్ నీచమైన కుట్రలు చేస్తూ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు.

## రేషన్ అవినీతిపరుల అరెస్టులు తప్పవు


- అక్రమ రవాణా జరగకుండా ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపు
- మంత్రి నాదెండ్ల వార్నింగ్



అమరావతి,నవంబర్13,(నిజం చెపుతాం) ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ మాఫియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సబ్సిడీపై రేషన్ బియ్యం అందిస్తుంటే... కొంతమంది రేషన్ మాఫియాగా ఏర్పడి అక్రమంగా రేషన్ బియ్యం తరలించడం దారుణం అని అన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ, బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేయడంతో పాటు 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు తప్పవని హెచ్చరించారు. రేషన్ లో అవినీతికి పాల్పడిన వారు తమ నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం కిలో 43 రూపాయల 40 పైసలకు కొనుగోలు చేసి పేద ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్..

- నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలన్న ధర్మాసనం
- రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని స్పష్టీకరణ
- రూల్ ఆఫ్ లాను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు



న్యూఢిల్లీ,నవంబర్13,(నిజం చెపుతాం) బుల్డోజర్ చర్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీచేసింది. కూల్చివేతకు 15 రోజుల ముందు భవన యజమానికి నోటీసులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మార్గదర్శకాలు పాటించాల్సిందేనని పేర్కొంది. రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపడంతో పాటు నిర్మాణం వెలుపల నోటీసులు అంటించాలని తెలిపింది. కూల్చివేతల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్టు రుజువైతే పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల వేతనం నుంచి వసూలు చేస్తామని తెలిపింది. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత వెబ్‌సైట్‌లో నోటీసులను ప్రదర్శించాలని ఆదేశాలు జారీచేసింది. అలాగే, నోటీసులను తప్పకుండా రిజిస్టర్డ్ పోస్టులోనే పంపాలని పేర్కొంది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌లు, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల విషయంలో ఇది వర్తించదని తేల్చి చెప్పింది. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదని స్పష్టం చేసింది. యూపీలో మొదలైన ఈ బుల్డోజర్ న్యాయం ఆ తర్వాత పలు రాష్ట్రాలకు పాకింది. ఇటీవల తెలంగాణలో ఇది విపరీత చర్చకు దారితీసింది.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్



- చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్

అమరావతి,నవంబర్13(నిజం చెపుతాం) భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు. యూనివర్సిటీల మధ్య ఒప్పందాలు, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్య సేవల రంగం వంటి అంశాల్లో పరస్పర ప్రయోజనాల దిశగా బ్రిటన్-భారత్ మధ్య భాగస్వామ్యం బలోపేతం చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లిండీ కామెరాన్ వివరించారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి




కోదాడ,నవంబర్ 13(నిజం చెపుతాం)
విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో నేర ప్రవృత్తిని తగ్గించేందుకు కృషి చేయాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు బాల కార్మిక చట్టం విద్యా హక్కు చట్టం యితర చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చట్టాలు న్యాయ సూత్రాల తెలుసుకొని భవిష్యత్తు లో మంచి పౌరులుగా తయారుకావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు దుర్వసనాల బారిన పడకుండా చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, న్యాయవాదులు మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, తాటి మురళీ, హేమలత, బండి వీరభద్రమ్, ఆవుల మల్లికార్జున రావు, సుల్తాన్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు మార్కండేయ, బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.50వేల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి



నేరేడుచర్లనవంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్):
నేరేడుచర్ల మండలంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయానికి బుధవారం నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం -సత్యనారాయణ రెడ్డి రూ.50,116 లను ఆలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డికి విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గురుస్వామి చిన్నపల్లి శ్రీను, దొంతిరెడ్డి రాంరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణా రెడ్డి, పేరబోయిన వీరయ్య, రాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, యారవ సురేష్, మంగళపల్లికిషోర్ అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో కళ్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన..

**40లక్షలతోనిర్మించేకళ్యాణ మండపం .**



నేరేడుచర్ల నవంబర్ 13( నిజం చెపుతాం న్యూస్)
నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఇటీవల దాతల సహకారంతో నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ఆవరణలో సుమారు 40 లక్షలతో నిర్మించనున్న కళ్యాణ మండప నిర్మాణానికి బుధవారం సాంప్రదాయ సిద్ధంగా శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ నిర్మాణానికి స్థానిక రాచకొండ రామచంద్రరావు కుటుంబ సభ్యులు 18 కుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా నిర్మించారు, కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రముఖ బిల్డర్ మిర్యాల ప్రసాద్ శోభ దంపతులు 20 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా నేడు వేద పండితులు మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సాంప్రదాసిద్ధంగా వైభవంగా శంకుస్థాపనపూజా కార్యక్రమాలను చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయకమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ నాగ మాధవరావు,ఉప్పల కృపాకర్ ,పులిజాల వెంకటరమణారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, యడవల్లి వెంకట్ రెడ్డి, గొళ్ల సుధాకర్, మురారి శెట్టి రమేష్, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, జెట్టి వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, ఎస్ఐ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కౌన్సిలర్ వేమూరి నారాయణ నాగవేణి, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య, అయ్యప్ప దేవాలయ కమిటీ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి,పొనుగోటి జంగారావు, శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాం రెడ్డి, భువనగిరి అంజయ్య,రాచకొండ శ్రీనివాసరావు రమావత్ పాండు నాయక్ దేవులపల్లి శంకరాచారి , కుంకు చిన్నయ్య, సైదిరెడ్డి, యర్రంశెట్టి జానయ్య, ముచ్చర్ల నరసింహారావు, కొణతం నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, ఆకారపు వెంకటేశ్వర్లు, మరుశ్రీనివాసరావు, చిత్తనూరి రామకృష్ణ, టి శ్రీరామ్ రెడ్డి, టి నర్సిరెడ్డి, కొనతం చిన్న లచ్చిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, కట్ట రంగారెడ్డి, కొనటం చిన్న సీతారాం రెడ్డి, కుంకు మోహన్ రావు, కట్ట గణేష్ రెడ్డి, మల్లారెడ్డి, అలక సైదిరెడ్డి, వీరమల సత్యనారాయణ, అనంతల సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాగిరెడ్డి రేవతి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వనజ, పూలమ్మ, రంగనాయకమ్మ, రూప, సంధ్య, జ్యోతి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించాలి

**గ్రామాల్లో కొనసాగుతున్న కుటుంబ సర్వే**



తుంగతుర్తి, నవంబర్ 13, నిజం చెపుతాం
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని సర్వే చేస్తున్న అధికారులు కోరారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సర్వే చేస్తుండగా ప్రజల అడిగిన సందేహాలను అధికారులు సమగ్ర సర్వేకు సబంధించిన వివరాలను వెల్లడించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పాస్ బుక్ సంబంధించి నెంబర్లను మాత్రమే రాసుకుంటున్నామని, ఎలాంటి జిరాక్స్ కాపీలు తీసుకోవడం లేదని ప్రజల వ్యక్తిగత జీవితానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం చేస్తున్న సర్వే పారదర్శకంగా ఉంటుందని అన్నారు.కులగణనను గ్రామంలోవిజయవంతంగా పూర్తి చేస్తామని, అందుకు ప్రజలు సహకరించాలని సూచించారు.

## ఘనంగా కాళోజీ వర్ధంతి



నేరేడుచర్ల, నవంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్):
తన కలాన్ని, గళాన్ని. తన జీవితాన్ని తెలంగాణ జాతికి అంకితం చేసిన మానీయుడు కాళోజీ నారాయణ రావు వర్ధంతిని బుధవారం నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక జిల్లా ప్రదాన కార్యదర్శి రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు కొమ్రరాజు వెంకట్, భరత్, నాగయ్య, రాజు, సందీప్, సైదులు, వసంత్, రజాక్, జయంత్. చక్రవర్తి, కృష్ణ, రాహుల్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు కమిటీ కార్యక్రమం



హుజూర్ నగర్ నవంబర్13 నిజం చెపుతాం
తెలుగుదేశం పార్టీ నమోదు కమిటీసభ్యుడు షేక్ అలీ అధ్యక్షతన నియోజకవర్గం లోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో సభ్యత్వ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం బీసీ సెల్ నాయకులు మాజీ బెల్లంకొండ రామ జోగి హుజూర్నగర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నేలపట్ల అంజయ్య తెలుగు యువతరాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి గార్లపాటి శ్రీనివాస్ మఠంపల్లి మండల ముఖ్య నాయకులు చాగంటి వెంకటేశ్వరరావు ఎలక వెంకటేశ్వర్లు కుమార్ రాజు అంజి మరియు వివిధ మండలాల నుంచి రావురాల లింగయ్య లింగారెడ్డి వీరభద్రం బ్రహ్మయ్య మధు సాయిరాం శ్రీను తదితరులు పాల్గొని సమిష్టిగా నియోజకవర్గం మొత్తం విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు అత్యధికంగా చేయించి రాష్ట్రంలో ముందడుగులో ఉండాలని దీనికోసం అందరు సమిష్టిగా పని చేయాలని తీర్మానించనైనది ఇట్లు నియోజకవర్గం సభ్యుడు షేక్ అలీ

## నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయి ఏవో అనిల్ కుమార్



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 13 నిజం చెపుతాం:
మండలంలో వివిధ గ్రామాలలో నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పెన్ పహాడ్ మండల వ్యవసాయ అధికారి బి .అనిల్ కుమార్ నాయక్ అన్నారు బుధవారం ఆయన నిజం న్యూస్ తో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సీడ్ లైసెన్సు గల షాపులో కంపెనీ విత్తనాలు కొనుగోలు చేసి బిల్లులో ఆ విత్తన కంపెనీ ప్యాకెట్ కు సంబంధించిన లాట్ నెంబర్ మిగతా వివరాలు అన్నీ కూడా రాసేటట్లు చూసుకోవాలన్నారు బిల్లు లేకుండా ఎవరు కూడా విత్తనాల నీ కొనవద్దని ఒకవేళ అలా అయినా అమ్మినట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారి కి తెలియపరసాలన్నారు లూజు విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు బిల్లు లేకుండా కొనుగోలు చేసినట్లయితే భవిష్యత్తులో ఒకవేళ ఆ విత్తనం ఏదైనా సమస్య వచ్చినట్లయితే ఫిర్యాదు చేసే అవకాశం ఉండదని అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉండదని తెలిపారు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత ఆ విత్తనాలను మొక్కకట్టి మొలక శాతం చూసుకున్న తర్వాత నారు పోసుకోవాలని సూచించారు...

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి



హుజూర్ నగర్ నవంబర్ 13 నిజం చెపుతాం
గురు ఉపదేశం తీసుకున్న అయ్యప్ప భక్తులు సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత అలవర్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలని ప్రముఖ ఆధ్యాత్మిక తాంత్రిక గురువు రవి అన్నారు బుధవారం హుజూర్ నగర్ పట్టణానికిచెందిన అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులు పిట్టల గురవయ్య, రాజు ఇరువురు రవి గురుస్వామి ఆధ్వర్యంలో గురువు ఉపదేశం తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష వల్ల ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవడం తో పాటు శారీరకంగా ఆరోగ్యపరంగా కూడా ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు కార్తీకమాసంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు 41 రోజు పాటు దీక్షలు అయ్యప్ప నామస్మరణ వల్ల ప్రతి ఒక్కరిలో కొన్ని మార్పులు రావడం తధ్యమన్నారు. అనంతరం గురు ఉపదేశానికి సంబంధించిన తంతును నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు గురుస్వాములను గౌరవించి అయ్యప్ప దీక్షకు కట్టుబడి ఉండాలని భక్తులకు సూచించారు. అయ్యప్ప మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో మహా అన్నదానం



కోదాడ,నవంబర్ 13(నిజం చెపుతాం)
మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయతీలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామానికి చెందిన బడేటి కళ్యాణ్ యమునా దంపతుల కుమార్తె తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధలకు, వృద్ధులకు , మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులు బడేటి ప్రవీణ్ సాయి బడేటి మహేష్ రెడ్డబోయిన రఘు రెడ్డబోయిన నవీన్ పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఇలా అనాధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది ఎటువంటి ఆడంబరాలకు పోకుండా ఇలాగే ప్రతి ఏటా మా కుటుంబ సభ్యుల పుట్టిన రోజు వేడుకలు వివాహ వార్షికోత్సవాలుఇక్కడే జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమం నిర్వహకురాలు జ్యోతి మేడం, సురుగాని పరుశురాం, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



అనంతగిరి, నవంబర్ 13 (నిజం చెపుతాం)
అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. అనంతరం మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మి, వివో ఏలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఎస్ ఆర్ ఎమ్ బ్రైట్ బిస్ స్కూల్



హుజూర్ నగర్ నవంబర్ 13 నిజం చెపుతాం
హుజూర్ నగర్ పట్టణంలోనిఎస్ ఆర్ ఎమ్ బ్రైట్ బి స్ పాఠశా లలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. పాఠశాల ప్రాంగణం పిల్లల ఆనంద కేకలతో మార్మోగి పోయింది . ఈ కార్యక్రమానికి ఎస్సార్ ఎమ్ బ్రైట్ బిస్ చైర్మన్ కేశినేని శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. శ్రీదేవి మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి మన దేశ భవిష్యత్తు వారి ఆరోగ్యం ,విద్య, శిక్షణలో భాగస్వామ్యం కావడం అందరం బాధ్యతగా భావించాలి. వారు అందిపుచ్చుకునే ప్రతి అవకాశాన్ని మెరుగుపరుచుకోవడం చాలా ముఖ్యం అని అన్నారు. చిన్నారులు ఏ రంగంలోనైనా అద్భుతం విజయాలు సాధించడానికి పాఠశాల సమగ్రమైన వాతావరణాన్ని అందిస్తుందని ఆమె తెలియజేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు జింగ్లింగ్ తాళాలతో కూడిన లెజెండ్ జానపద నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం లో ఈ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నష్టం జరిగితే ప్రశ్నిస్తూనే ఉంటాం...!





- కుల గణన వ్యతిరేకించిన నాయకులే అదే సర్వేలతో మొదలు పెడుతున్నారు....!!
- హామీలు అమలు చేయలేకనే కే.సి.ఆర్ పై విమర్శలా...?
- డి.పి.ఆర్ ఎస్టిమేషన్ లేకుండానే మూసి పాదయాత్రలా....?
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబడే రోజు దగ్గర్లోనే ఉన్నది...!!
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 13(నిజం చెపుతాం)

నాడు మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని సమగ్ర కుటుంబ సర్వే 24 గంటల లోపు పూర్తి చేసి సత్తా చాటారని నాడు సర్వేను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించిన నాయకులు నేడు అదే సర్వేను చేపట్టడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు.బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం మీడియా సమావేశా న్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన లోప భూయిష్టంగా అద్వానంగా పాలన కొనసాగుతుందని బూతు పురాణాలతో అబద్దాల హామీలతో యధా రాజా తథా ప్రజా అనే విధంగా ప్రజలు అలవాటు చేసుకుంటున్నారని అందుకు వికారాబాద్ జిల్లాలో రైతుల అధికారులపై రైతుల దాడి నిదర్శనం అన్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను నిత్యము కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం సరికాదు,రాష్ట్రంలో ఏ ఒక్క హామీని సమస్యను గానీ తీర్చిన దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్రంలో కూల గణన నిర్వహిస్తున్న ప్రభుత్వము 60 రోజుల కాలపరిమితిని ఇవ్వడం ప్రభుత్వం యొక్క అసమర్ధత ప్రజలకు అర్థమైందని, ఎమ్యురేటర్లకు శిక్షణ ఇవ్వకుండానే కుల గణన ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఎమ్మిగరేటాలకు సర్వే సమయంలో ప్రజల నుండి ప్రతికూల వాతావరణం రావడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఎన్విరేటర్లు కొనసాగుతున్నారని అన్నారు. కుల గణన పై సమగ్ర ఆలోచన విధానం లేవని ఆరోపించారు. సీఎం దేవుళ్లపై ప్రమాణాలు చేయడం తప్ప హామీలు అమలు చేయడం లేదని ఉదాహరణకు ఒక దర్జీ తన సూదిని పోగొట్టుకొని సూదికోసం లభ్యం కావాలని మన ఇష్ట దైవానికి కిలో పంచదార చెల్లిస్తానని మొక్కుకున్నారు. కుటుంబ సభ్యులు ఆదర్జిని ఏమయ్యా సూది విలువ ఒక్క రూపాయి అయితే మీరేమో దేవునికి కిలో పంచదార మొక్కుకుంటిరి అని ప్రశ్నిస్తే. ఆ దర్జీ సూది అయితే దొరకని దేవునికి మొక్కు చెల్లించేది తర్వాత సంగతి అని చెప్పడం లాంటి కథలాగా సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఉన్నాయని ఎద్దేవ చేశారు. కొడంగల్ ఫార్మసీ కంపెనీ అడ్డుకున్న అధికారులను అడ్డుకున్న విషయంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయంతో రైతులు అగ్రహానికి గురయ్యారని అన్నారు. మూసీ నదిపై ఆర్భాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు విధివిధానాలు డి.పి.ఆర్ ఎస్టిమేషన్ బడ్జెట్ అలెకేషన్ లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విధి విధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహగా ఉన్నారని రాష్ట్ర ప్రజలు ఏమి కోలిపోయారో ఇప్పుడు అర్థం చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, యాదగిరిగుట్ట మండల మాజీ జడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య,భువనగిరి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం మెనూ రేటును పెంచాలని డిప్యూటీ తహశీల్దార్‌కి ఎస్ ఎఫ్ ఐ వినతి




తిరుమలగిరి సాగర్ నవంబర్ 13 (నిజం న్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ రేటు ను పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో చదివే విద్యార్థులకు మేస్స్ చార్జీలను పెంచిందనీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకపోవడం దారుణం అన్నారు ప్రైమరీ విద్యార్థులకు 4,97 పైసలతో, 6,7,8 తరగతుల విద్యార్థులకు 7.45 పైసలతో 9,10 తరగతుల విద్యార్థులకి 9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖైదీలకు 87 రూపాయలతో మూడు పూటల భోజనం అందిస్తున్నారు కానీ దేశ భవిష్యత్తులో ఉపయోగపడే విద్యార్థులకు 10 రూపాయల లోపు మధ్యాహ్న భోజనం పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మీద దృష్టి సారించి మెనూ రేటును పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదే విధంగా జడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి పాఠశాలలో ఉన్నటువంటి బాయ్స్ కి బాత్రూంలు మరియు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం త్వరగా ఈ పనులను పూర్తి చెయ్యాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు రంగ, శివ, నవీన్ నాగు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





రాజాపేట,నవంబర్13(నిజంచెపుతాం)

రాజపేట మండలంలో రేణికుంట గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డును పరిశీలించి. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లుకుపంపించి,ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులనుపరిశీలించారు. రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బసంతపూర్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించి ఎలాంటి తప్పులు దొర్లకుండా విధించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలని ఎన్యుమరేటర్ లను ఆదేశించినారు. ఈ కార్యాక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాం సుందర్,తహశీల్దారు దామోదర్, ఎంపిఓ ఆవుల కిషన్,సీనియర్ అసిస్టంట్ యాదగిరి, ఆర్ ఐ నర్సింహులు, ఎంఏఓ పద్మజ,సమగ్ర కుటుంబ సర్వే సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

**రిటైర్డ్ ఏం ఈ వో రామన ర్సయ్య**



ఆలేరు నవంబర్ 13 (నిజం చెపుతాం)

పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని రిటైర్డ్ ఏంఈవో అయిల రాంనర్సయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని షారాజిపేట ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన 1979-80 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు 44 సంవత్సరాల అనంతరం కలుసుకోవడం,ఆత్మీయ,అనురాగాలను పంచుకోవడమే నన్నారు.ఇలాంటి వేడుకల వలన ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు.పుట్టిన ఊరుకు,చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజిరెడ్డి,ఇలాకాంతం, సుదర్శన్ పూర్వ విద్యార్థులు కురాకుల రాములు,వాసుదేవ రాజు,భారతమ్మ,కేకే రాములు,రవీందర్,భిక్షపతి,వై.రాములు తదితరులున్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి



తుంగతుర్తి నవంబర్ 13 నిజం చెపుతాం

బైక్ పై వస్తున్న వ్యక్తికి ఎదురుగా వస్తున్న మరొక బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని స్టేడియం వద్ద బుధవారం చోటుచేసు కుంది. తెలిసిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలం గాజుల గూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల. రాములు52 స్టేడియం వద్ద నుండి తుంగతుర్తికి వస్తుండగా మార్గమధ్యంలో మరొక బైకు ఎదురుగా ఢీకొట్టడంతో, అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై క్రాంతి పేర్కొన్నారు.

## ప్రిన్సిపాల్ సతీష్ పై శాఖా పరమైన చర్యలు తప్పవు

**జిల్లా విద్యాధికారి అశోక్.**



తుంగతుర్తి నవంబర్ 13 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థులపై ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్న ఇన్చార్జి ప్రిన్సిపల్ సతీష్ పై శాఖా పరమైన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల అస్మికంగా తనిఖీ చేసి రికార్డును పరిశీలించే విద్యార్థులతో మమేకమై స్థానికంగా సమస్యలను తెలుసుకొని, మాట్లాడారు. గడిచిన వారంలో ఇద్దరు విద్యార్థులు దండించిన సంఘటన జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురుకులానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులతో మమేకమై పాఠశాలలో విద్యా బోధన చేయవలసిన తరుణంలో ఇస్తారాజ్యంగా విద్యార్థులపై దాడులు చేయడం తగదని అన్నారు. జరిగిన సంఘటనపై సూర్యాపేట జిల్లా ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేయనట్టు పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ దయానంద్ మండల విద్యాధికారి బోయిన లింగయ్య ఇంచార్జి ప్రిన్సిపల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలను ఊరూరా ఘనంగా నిర్వహించాలి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



గరిడేపల్లి ప్రతినిధి నవంబర్ 13 నిజం చెపుతాం:

భారతదేశం లో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే వంద సంవత్సరాల వేడుకలను వాడ వాడలా నిర్వహించి కమ్యూనిస్టు ల ఘనతను ప్రజలకు వివరించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ రోజు గరిడేపల్లి మండలం లోని కొండాయిగూడెం గ్రామం లో జరిగిన గ్రామ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ, భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము కావాలని బ్రిటిష్ వాళ్ళను మొదటి గా డిమాండ్ చేసి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, భారత దేశ స్వాతంత్ర్య పోరాటం తో పాటు, స్వాతంత్ర అనంతరం కూడా ప్రజల ప్రక్షాన అనేక పోరాటాలు నిర్వహించి,నూరు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, అధికారం కోసం కాక ప్రజల కోసం పనిచేసి, పేద ప్రజలకు, కార్మికులకు అనుకూలంగా పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచి చట్ట సభలలో అనేక చట్టాలను చేయించిన ఘనత సిపిఐ పార్టీ దని అని ఆయన అన్నారు.. ఈ సమావేశానికి సిపిఐ సీనియర్ నాయకులు అంబటి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు కేతిరెడ్డి సంజీవరెడ్డి, బందు రామయ్య,కర్నె సైదిరెడ్డి, మాతంగి ప్రకాశం, మాతంగి వెంకన్న, దానేలు, యర్ర వెంకన్న,దైద యేసుపాదం, పర్సగాని వెంకన్న,పొట్టబత్తిన వెంకటేశ్వర్లు, అంబటి గోవిందరెడ్డి, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 13 నిజం చెపుతాం

పార్వతి శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం బూరుగడ్డ గ్రామం లో యరగాని రామస్వామి గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో రామస్వామి గౌడ్ గురుస్వామి ఇరుముడి కార్యక్రమం శరణు ఘోషతో అత్యంత వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల పుల్లారావు గురుస్వామి, యరగాని గురవయ్య గురుస్వామి, ఆకుల గురువయ్య స్వామి, గుర్రం వెంకన్న స్వామి, గువ్వల వీరయ్య స్వామి, సురభి సైదులు స్వామి, పొదిల వెంకన్న స్వామి, భగవయ్య స్వామి, ప్రవీణ్ స్వామి, నవీన్ స్వామి, మరియు అయ్యప్ప స్వాములు, నరసింహ స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# నేరేడుచర్ల పట్టణంలో విచ్చలవిడిగా పోలీసుల ఈ-చలాన్ల బాదుడు





- **ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ ప్లేస్ సరిగ్గా ఉంటే చలానాలు ఎందుకు.**
- **రోడ్డుమీద తోపుడుబండ్లకు వేయరా పెనాల్టీ**




నేరేడుచర్ల నవంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్):

మున్సిపాలిటీ పరిధిలో పోలీసులు ద్విచక్ర వాహనదారులపై విరుచుకుపడు తున్నారు. చేతిలో ట్యాబ్ ఉందిగా మాకేమి అడ్డు అన్న ఆలోచనలతో వాహన దారులపై చాలాన్ల మోత మొగిస్తున్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలోని దుకాణ సముదాయం ముందు బైక్ పార్క్ చేసి నిత్యవసర సరుకులు తీసుకునే కొద్ది పాటి సమయంలోనే తమ ఫోన్ కెమెరాలు క్లిక్ మనిపించి జరిమానాలు వేస్తున్నారు. సామాన్యులకు ఆన్లైన్లో వేలకు వేలు జరిమానాలు విధిస్తున్నారు. ఫొటోలు తీసామా టార్గెట్ పూర్తి చేశామా అన్నరీతిలో పోలీసుల తీరు ఇప్పటికే వేలల్లో చలాన్లు, జరిమానాలు విధించారని పుర ప్రజలు వాపోతున్నారు . పార్కింగ్లో పెట్టిన వాహన దారులకు ఫైన్ వేయడంలో ఉన్న ద్యాస రోడ్లకు అడ్డంగా పెట్టె తోపుడు బండ్లు, రోడ్లపైనే వెలుస్తున్న పలు దుకాణాలు, పోలీసుల రోడ్డు ట్రాఫిక్ క్లియరెన్స్ పై విధి నిర్వహణ సక్రమంగా చెయ్యకపోవడం వలన పలుమార్లు తీవ్ర రోడ్డు ప్రమాదాలు సంభవించాయి.

ఈ ప్రమాదాల వలన కొంతమంది వ్యక్తులు మరణించడం కూడా జరిగింది అయినా కూడా పట్టణ పోలీసుల వ్యవహార శైలి చలాన్ల వసూళ్లపై ఉన్న విధినిర్మాణ ట్రాఫిక్ నియంత్రణలో లేకపోవడం బాధాకరమైన విషయం గా ప్రజలు వాపోతున్నారు పోలీసుల తీరు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంది కనీసం నో పార్కింగ్ పై అవగాహన కల్పించకుండా చలనాలు వేయడం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ట్రిపుల్ రైడ్స్, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై జరిమానాలు విధిస్తే తప్పేమీ లేదని, పార్కింగ్ పేరిట అడ్డగోలుగా చలాన్లు వేస్తున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు.

ప్రతిరోజూ వివిధ ప్రాంతాలకు కూలీ పనుల వెళ్లేవారకి, సామాన్యులకు ఈ జరిమానాలు భారంగా మారుతున్నాయి. గతంలో రశీదుల ద్వారా జరిమానాలు విధించేవారు ప్రస్తుతం నేరేడుచర్ల పట్టణంలో నిత్యం వాహనాల రద్దీజనాభా పెరుగుదల ప్రతి ఒక్క ఇంటికి టూ వీలర్ తో రోడ్డు మీదికి షాపింగ్ కి రావటం వలన రోడ్డుమీద బండ్లు పెట్టుకునే స్థలం లేకుండా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దీనికి తోడుగా ట్రాఫిక్ పోలీసులు లేకుండా టాపిక్ నియంత్రణ చేయకుండా టూ వీలర్ కు ఫోర్ వీలర్లకు పెనాల్టీ ఏమిటి వేయటం దీని వెనుక కథ ఏంటి ప్రస్తుతం కెమెరాలో ఫొటో కొట్టి ఆన్లైన్లో ఫైన్లు వేస్తున్నారు. ఉన్నతాధికారులు నేరేడుచర్ల పోలీసుల అత్యుత్సాహా నికి అడ్డుకట్ట వేయాలని టు వీలర్ ఫోర్ వీలర్ వాహనాదార్లు ప్రజలు కోరుతున్నారు.

# గురివింద సామెత చందంగా కెటిఆర్ వ్యవహారం ! –



నవంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్):

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా

కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

## వరి పోలం సందర్శించిన వ్యవసాయ శిక్షణ విద్యార్థినిలు...



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 13 నిజం చెపుతాం:

గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుదవారం రోజు కృషి విజ్ఞాన కేంద్రం కెవికె రావేప్ కోఆర్డినేటర్ ఎ.నరేష్ తో పాటు వరి పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరి పోలంలో ఉన్న వివిధ పురుగులు మరిము తెగుళ్ళు కలిగించే నష్టాన్ని మరియు నిర్మూలించే యాజమాన్య పద్ధతులగురించి అవగాహన కల్పించారు. ఈ విద్యార్థులు మూడు నెలల పాటు గ్రామాల్లో ఉంటు గ్రామీణ స్థితిగతులు, రైతులు సాగులో అనుసరిస్తున్న పద్ధతులు నూతన సాగు విధానం మరియు ఎదుర్కుంటున్న సమస్యలు సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలను అధ్యనం చేస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు సి.హెచ్ విశ్వర్య, కె.అక్షయ, మం.అక్షిత, వి.అమూల్య, ఎల్. భావణ, కె.భవాని, కె. భవ్య, పి. దీక్షిత, కె. దీప్తి ప్రియ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల నవంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలంలోని 33/11 కేవీ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలలో అంతరాయ%శీ% ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల కింద గల చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున గురువారంఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు

## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం టోకెన్ ఉంటేనే-



రైతులు పండించినవరిధాన్యం మిల్లర్స్ కొనుగోలు .

రైతు సోదరులు మీరు పండించిన వరి పంటధాన్యం అమ్మాలి అంటే టోకెన్ కంపల్సరీ

మండల వ్యవసాయ అధికారి జావిద్ ప్రకటనలో తెలిపారు

నేరేడుచర్ల నవంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్):

14- 11 -2024 ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, 15-11-2024 రోజు నుంచి ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మిర్యాలగూడ రైస్ మిల్లులలో ధాన్యం అమ్ముకోవాలి అనే రైతు సోదరులకు చిల్లేపల్లి చెక్పోస్ట్ దగ్గర టోకెన్ ఇవ్వడం జరుగుతుంది. ఎవరైతే రైతులు పూర్తిగా గింజ ఏర్పడిన తర్వాత, తాలు మరియు ఇతర చెత్త లేకుండా నీటుగా కోసుకొని ట్రాక్టర్లలో బోరియాలలో వేసుకొని వస్తారో అటువంటి రైతులకు మాత్రమే చెక్పోస్ట్ దగ్గర టోకెన్ ఇవ్వడం జరుగుతుంది. కావున రైతులు అందరు కూడా గమనించగలరు మరియు రైతులు వచ్చేటప్పుడు మీ యొక్క పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రాగలరు ఒకవేళ రైతు మిత్రులు ఎవరైనా సరే పూర్తిగా గింజ ఏర్పడకుండా పచ్చి వడ్లని కోసుకొని వస్తారో అటువంటి రైతులకు టోకెన్ ఇవ్వడం జరగదు కాబట్టి అందరూ సహకరించగలరు

## అవినీతి వ్యవహారాల్లో కేంద్రం స్పందించేనా

**బిజెపి చిత్తశుద్ధి నిరూపించుకునేనా**

**అమృత్ టెండర్లతో సహా కాలేశ్వరంపైనా విచారించగలదా**

న్యూఢిల్లీ,నవంబర్13(నిజం చెపుతాం న్యూస్):

అవినీతి వ్యవహారాల్లో కేంద్రం ఎప్పుడూ నిజాయితీగా వ్యవహరించడం లేదు. అవినీతి వచ్చిన సందర్భాల్లో విచారణలు జరగడం లేదు. అవినీతి నేతలను నిలదీయడం లేదు. కేసులు కూడా తెమలడం లేదు. కేవలం ఇడి, సిబిఐలు దాడులు చేయడం, జైళ్లకు పంపడం, విచారణలు సాగడం, బెయిళ్లు రావడం షరామామూలుగా మారింది. ఈ క్రమంలో దేశంలో రాజకీయ నేతలకు కేసుల భయం లేకుండా పోయింది. బిఆర్ఎస్ నేతల అవినీతి, జగన్ అవినీతిపైనా చర్యలు లేవు. ఇప్పుడు రేవంత్పైనా కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని, కాంగ్రెస్ కోసం ఎన్నికల ఖర్చును పంపుతున్నారని, రాహుల్కు కప్పం కడుతున్నారని ప్రధానంగా బిజెపి కూడా ఆరోపిస్తోంది.

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఢిల్లీ వేదికగా ఆరోపణలు చేయడం వెనక కాంగ్రెస్ను దెబ్బకొట్టడం ద్వారా బిజెపికి మేలు చేస్తున్నారా అన్న

చర్చ సాగుతోంది. ఇటీవలే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలపైన మాట్లాడి అక్కడి ఓటర్లను ప్రభావింత చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి మరీ కాంగ్రెస్ సర్కార్ ను, రేవంత్ తీరును గట్టిగా విమర్శిస్తూ మాట్లాడటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే అమృత్ పథకంలో అవినీతికి తెరలేపారని చెప్పే ప్రయత్నం చేయడం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు, ఏకంగా రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీకి తన స్వంత అల్లుడి కోసం భూములు కట్టబెడుతున్నారని అందులో భాగంగా అక్కడి ప్రజలు తిరగబడ్డారని ఢిల్లీ పర్యటనలో చెప్పే ప్రయత్నం చేశారు. అటు బీజేపీకి- ఇటు బీఆర్ఎస్ కు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్. ఈ నేపథ్యంలో కేటీఆర్ కామెంట్స్ ఎంతో కొంత బీజేపీకి లాభం చేకూర్చే అంశం అనే చెప్పాలి. ఇదంతా బిజెపితో కలిసి ప్లాన్ చేశారని రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇది ఆ రెండు పార్టీల వ్యూహంలో భాగమా.. లేక తనపై ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారా అన్నది మాత్రం ఇప్పటికిప్పుడు చెప్పలేకపోయినా రానున్న రోజుల్లో బీజేపీ- బీఆర్ఎస్ దోస్తానా బయటపడనుంది. ప్రస్తుతం కేటీఆర్ ఢిల్లీ యాత్ర మాత్రం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చకు దారి తీసిందనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చిత్రోదయం



## డబ్బింగ్ స్టూడియో రష్మికా..

కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ బ్యూటీ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న స్టిల్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్‌ను షేర్ చేసుకుంది. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌ప్రీరియన్స్ అందించడం పక్కా. వెయిట్ చేయలేక పోతున్నానంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్నా. ఇప్పుడీ స్టిల్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు పుష్ప మూవీ లవర్స్. ఫస్ట్ పార్టుకు సూపర్ హిట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే విడుదలైన పాటలు చెబుతున్నాయి.



మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## బహుబలి.2ని పుష్ప.2 బీట్ చేస్తుందా..?



ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ. 2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ. 1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్ఆర్ఆర్(రూ. 1300 కోట్లు), కేజీఎఫ్ (రూ. 1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ. 400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.






## వంగా సందిప్‌రెడ్డితో ప్రభాస్ మూవీ

గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్ కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూ లో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తు తం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్దం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్ లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుం డగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసి యన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరి యన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.

# క్రీడోదయం

## మహిళల అండర్ -19 ఆసియా కప్ షెడ్యూల్

- మలేషియా వేదికగా డిసెంబర్ 15 నుంచి మొదలు



**న్యూఢిల్లీ,నవంబర్13 :**
మహిళల అండర్ -19 ఆసియా కప్ షెడ్యూల్ వచ్చేసింది. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ మెగా టోర్నీ మలేషియా వేదికగా డిసెంబర్ 15 నుంచి మొదలు కానుంది. ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్‌ను బుధవారం ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. దాంతో, చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్ జట్ల ఎప్పుడు తలపడుతాయి? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.
డిసెంబర్ 15న జరుగబోయే ఆరంభ పోరులోనే దాయాదుల పోరు క్రీడాభిమానులను అలరించనుంది. డిసెంబర్ 22వ తేదీన ఫైల్ మ్యాచ్ జరుగనుందని ఐసీసీ తెలిపింది. మహిళల అండర్ 19 ఆసియా కప్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగనుంది. లీగ్ దశలో ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆపై టాప్ -4 జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. అనంతరం సెమ్మీ÷నైల్.. డిసెంబర్ 22వ తేదీన టైటిల్ పోరు జరుగనుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, నేపాల్ ఉండగా.. గ్రూప్ బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా ఉన్నాయి.



## 30 ఏళ్ల తరవాత ఆసిస్‌తో టెస్ట్

- గవాస్కర్ ట్రోఫీ కోసం ఇరు జట్లు పోటీ
- ఇంటియన్ ప్లేయర్లపై ఆసిస్ మైండ్ గేమ్



**మెల్‌బోర్న్,నవంబర్13 :**
ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్ జరగబోతోంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని మూడోసారి ఆసీస్ గడ్డపై దక్కించుకోవాలనే లక్ష్యంతో టీమ్‌ఇండియా పట్టుదలో ఉంది. ఆసీస్‌తో ఈ నెల 22న పెర్త్ మ్యాచ్‌తో సిరీస్ ఆరంభమవుతుంది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి ఫామ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్లు ఇప్పటికే భారత ద్వయంపై మైండ్‌గేమ్ స్టార్ట్ చేశారు. మొన్న కోహ్లి ఫామ్‌పై స్పందించిన రికీ పాంటింగ్‌కు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కౌంటర్ ఇచ్చాడు. తాజాగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఓ కీఫె కూడా ఇదే బాటలోకి వెళ్లాడు. విరాట్‌పై ప్రశంసలు కురిపిస్తూనే.. బ్యాటింగ్‌లో బలహీనంగా కనిపిస్తున్నాడని వ్యాఖ్యానించాడు. రోహిత్‌ను లక్ష్యం చేసుకొని ఆసీస్ బౌలర్లు బౌలింగ్ చేస్తారని కీఫె వెల్లడించాడు. 'రోహిత్ తొలి టెస్టుకు మిస్ అవుతాడని తెలుస్తోంది. అతడు భారత జట్టు సారథి. ఎప్పుడు బరిలోకి దిగినా ఆస్ట్రేలియా బౌలర్లు మిస్సైల్‌లా దూసుకుపోయే అతడికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తారు. ఈ సిరీస్ రోహిత్‌కు కష్టంగా మారే అవకాశం ఉంది. ఇక కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు. గత కొన్నేళ్లుగా ఆసీస్‌ను కలవరపెట్టిన బ్యాటర్. అయితే, ఇప్పుడీ కింగ్ కాస్త బలహీనంగా అనిపిస్తున్నాడు. ఈ సిరీస్‌ను కోహ్లి ఎలా ముగిస్తాడో చూడాలని ఆత్రుతగా ఉంది. ఒకవేళ అతడు ఆధిపత్యం ప్రదర్శించాడో.. భారత్ విజేతగా నిలవడం ఖాయం' అని కీఫె తెలిపాడు. 'ఆసీస్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన జట్టులో షమీ లేడు. అతడు గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించలేదు. ఒకవేళ షమీ కోలుకుని వస్తే ఫర్వాలేదు. రాకపోతే మాత్రం భారత్‌కు పెద్ద లోటు అవుతుంది. బుమ్రాకు తోడుగా షమీ ఉంటే భారత బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుంది. ఎందుకంటే ఆసీస్ పిచ్‌లు బౌన్సీ కావడంతో పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. త్వరగా కోలుకుని వస్తాడని ఆశిస్తున్నా' అని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు పాల్ ఆడమ్స్ వ్యాఖ్యానించాడు. చాలా రోజుల తర్వాత షమీ మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు.




## 15 కోట్లు వారు మోసం చేశారు





### కేసులో ధోనీకి హైకోర్టు నోటీసులు

**రాంచీ,నవంబర్13 :**
ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఎంఎస్ ధోనీ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి జార్ఖండ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓ కేసుకు సంబంధించిన ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. కోర్టుకు హాజరవ్వాలని ఆదేశించింది. తన వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లు 'ఆర్కా స్పోర్ట్స్ అండ్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్' డైరెక్టర్లు. వీరు ధోనీ పేరుతో క్రికెట్ అకాడమిని ప్రారంభించేందుకు ధోనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ తరువాత వీరితో ధోనీ తన ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. ధోనీతో ఒప్పందం రద్దు చేసుకున్నప్పటికీ.. తన పేరును వినియోగించుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లపై కేసు పెట్టారు. రూ. 15 కోట్లు మోసం చేశారంటూ తన ఫిర్యాదులో పేర్కొన్నారు ధోని. అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ దివాకర్, దాస్‌లు హైకోర్టును ఆశ్రయిం చారు. దీంతో హైకోర్టు ధోనీకి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో తన వైఖరిని స్పష్టం చేయాలని ఆదేశించింది.

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం నవంబర్ 13,( నిజం చెపుతాం) రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. అంతర్గాం మండలం, ఎక్లస్పూర్,ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి,మూర్మూర్, ఎల్లంపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ... ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు.దళారుల చేతిలో మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని,ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు.తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని, మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని,హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని,తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు.యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64,118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు,కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందికొండ జాతరలో ప్రధమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్13, (నిజం న్యూస్)కందికొండ జాతరలో ప్రధమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు జరగబోయే కందికొండ జాతరకు ముందస్తు ఏర్పాట్లపై బుధవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అనగా జాతర ముగిసే వరకు వైద్యపరమైన సేవలు అందించాలని,అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, అందులో వైద్యాధికారులను పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయుటలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకువెనకాడబోమనిహెచ్చరించారు.అంతకుముందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి కందికొండ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఇట్టి సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ , పల్లె దవాఖాన వైద్యాధికారులు, కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భట్టు సుధీర్...



గూడూరు ప్రతినిధి నవంబర్ 13 (నిజం చెబుతాం) గూడూరు మండలం గాజులగట్టు గ్రామం పాటిమీదిగూడెం కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చింత నరేష్ అతని భార్య సౌజన్య కుగంత రెండు నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భట్టు సుధీర్ హాస్పటల్ ఖర్చులకు గాను 3000 ఆర్థిక సాయం అందజేసారుగ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ అత్యవసర సమయాల్లో నిరు పేద కుటుంబాలకు అండగా ఉంటూ గ్రామంలోని ప్రతి కార్యకర్తకు తాను చేదోడువాదోడుగా ఉంటానన్నారుభట్టు సుధీర్ సేవ గుణం తో ప్రజల పట్ల మన్నత పొందుతున్నట్టు సీనియర్ నాయకులు తెలిపారుకుటుంబ సభ్యులతో పాటు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ గుర్రం సుదార్శన్, సమ్మెట రాజు, %వీణ% జావిద్, ఇమ్రాన్ పాష పాల్గొన్నారు

## బయ్యారం జూనియర్ కళాశాలలో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు



బయ్యారం:నవంబర్. 13.(నిజం చెపుతాం) ప్రభుత్వ జూనియర్ కళాశాల బయ్యారంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాలోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కుమారస్వామి కాళోజి నారాయణరావు చిత్ర పటానికి పూలమాల వేసి అయన చేసినటువంటి సేవలు గురించి అతని రచనల గురించి ఒక సిరా చుక్క వెయ్యి మెదల కదలిక లాంటి విషయాలను విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కుమారస్వామి ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే సంతోష్ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

గూడూరు ప్రతినిధి నవంబర్ 13 (నిజం చెబుతాం) గూడూరు మండలం దమరావంచ గ్రామపంచాయతీలో సనప సుదర్శన్ గడిల రమేష్. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా పద్మ మాట్లాడుతూ శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్ వారు ఏజెన్సీ ప్రాంతమైన దమరావంచ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పేదలు కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షల నిమిత్తం చూపించుకోవాలి. ఏజెన్సీలో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీ సత్యనారాయణ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అనంతరం దామరవంచ ప్రాథమిక పాఠశాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిర కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలునాయక్, దామరవంచ గ్రామ పెద్దలు ధర్మారెడ్డి, గడిల రమేష్, భూక్య పద్మ భద్రు నాయక్, సునవత్ రవి, కొమ్మాలు, సనప సుదర్శన్, ఏఎన్ఎం సరిత, రమాదేవి, ఆశ కొట్టెం స్వరూప, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పి ఆర్ ఓ మోహన్ నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, సూపర్వైజర్ వాంకుడు రమేష్ పవర్, దామరవంచ గ్రామ ఆశ భద్రమ్మ, పూణెం లక్ష్మీనారాయణ, గడిల్ల మహిపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 2005సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ పంచాయతీ తనిఖీ కోరిన కాల్ నాయక్ తండా వాసి అమృనాయక్

చెన్నరావుపేట రిపోర్టర్ నవంబర్ 13(నిజం చెపుతాము ) గుగులోతు అమ్ము తండ్రి మాన్య కాల్ నాయక్ తండ మండల్ చెన్నారావుపేట జిల్లా వరంగల్ మా గ్రామ తండాలో బాటలు మరియు 10 పీట్ల పైన బాట నుండి పైపులైను ఉండేది పై నుండి ఇల్లు కట్టుకొని ఇప్పుడు కబ్జా చేస్తున్నారు అట్టి విషయాన్ని మీ దృష్టికి ఉంచాము అందువల్ల గ్రామ కంఠము మ్యాపు మరియు ప్రభుత్వ బాటలు మ్యాపు కోరుతున్న అంశాలు1. గ్రామ పంచాయతీకి సంబంధించిన 17 అంశాలు గల బుక్స్ తనిఖీలు ఉంచగలరు 2. గత ఐదు సంవత్సరాల ఆడిట్ బుక్కులు మరియు లావాదేవీలు వాటికి సంబంధించిన బుక్స్ తనిఖీ సమయంలో ఉంచగలరు 3. కేంద్రం నుండి మరియు రాష్ట్ర నిధుల నుండి వచ్చిన ఆదాయాన్ని తనిఖీ సమయంలో ఉంచగలరు 4. గ్రామకంఠం మరియు ఆడంగల్ సంబంధించిన బుక్స్1959 నుండి1995 ఆడంగల్ బుక్ లు చూపించగలరు5. గ్రామ వీధిలైట్లు సంబంధించిన కొనుగోలు చేసిన జిరాక్స్ కాపీలు తనిఖీలో ఉంచగలరు 6. గ్రామ సిబ్బంది నిధుల బుక్ తనిఖీ సమయంలో ఉంచగలరు7. జిపి పనులు చేసిన బుక్ తనిఖీ సమయంలో ఇవ్వగలరని సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సెక్షన్ 6(1)ప్రకారం 2(1) పంచాయతీ తనిఖీ చేసుకునే విషయం కోసం దరఖాస్తు చేశారు

# వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

**- టిఆర్ఎస్ పార్టీ డిమాండ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 13 (నిజం చెపుతాం)రైతులు పండించిన పంట వేరుశనగకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించడం లేదని రైతుల పక్షాన వనపర్తి లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ దగ్గరకు టిఆర్ఎస్ పార్టీ నేతలు వెళ్లి మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యానికి వేరుశనగ పంట రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వాన్ని నిలదీశారు, అక్కడ ఉన్న రైతులు అందరూ వచ్చి గతంలో పండించిన పంటలకు పల్లికి క్వింటాలుకు 7000 పైబడే ఉండేవని,కానీ ఇప్పుడు క్వింటాలుకు 5,300 రూపాయలకే కొంటున్నారురైతులు పల్లి విత్తనాలు కొన్నప్పుడు 12 వేల నుండి 18 వేల వరకు రైతులకు అమ్ముతారు,ఇప్పుడు మేము పండించిన పంటలకు పల్లికి 5300 రూపాయలకే కొంటున్నారు ఇదెక్కడి న్యాయం అనీ ప్రభుత్వాన్ని,విమర్శిస్తున్నారు,ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోతే లక్షల్లోనే నష్టం జరుగుతుంది మేము ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నాము అని అక్కడ ఉన్న రైతులు ఆవేదనతో తెలిపారుప్రభుత్వం అధికారులతో చర్చించి రైతులకు నష్టం జరగకుండా మద్దతు ధర కల్పించుటకు ఏర్పాటు చేయాలని,వరి కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరగకుండా, వరికి మద్దతు ధర 2,800 ఉండగా క్వింటాలుకు 2050 రూపాయలకే కొనుగోలు చేయుచున్నారని రైతుల కష్టాలు వారు పండించిన పంటకు సరియైన మద్దతు ధర కల్పించాలని లేనిచో రైతుల పక్షాన రైతులతో మార్కెట్ కార్యాలయాలు ముట్టడిస్తామని టిఆర్ఎస్ పార్టీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్,సింగిల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల,అధ్యక్షులుమాణిక్యం,వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్, రహీం నుసరత్నిసా బేగం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ వనపర్తి మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము,టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాధవరెడ్డి, ఆశన్న నాయుడు, గుద్దేటి బాలస్వామి, దడవాయి ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు



# మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 13 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో 2025 సంవత్సరంలో 19.58 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.వచ్చే సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మంచి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ 2025 సంవత్సరంలో వనపర్తి జిల్లాలో 19.58 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ధారించారు. అన్ని శాఖలకు లక్ష్యాలను కేటాయిస్తూ మొక్కలు నాటే ముందు, నాటిన తర్వాత ఎలా ఉండేది అనేది ఫోటోలు తీయాల్సిందిగా సూచించారు. ప్రతి గ్రామం ముఖ ద్వారం,గ్రామ చివర రోడ్డుకు మంచి ఎత్తైన మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. అన్ని పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు,వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్, ప్రభుత్వ భవనాలు, లే అవుట్ ప్లాట్లు,విద్యాలయాల్లో అవసరమైన మేరకు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మహాగని, శ్రీగంధం వంటి మొక్కలు రైతులకు ఉచితంగా ఇచ్చే విధంగా వాటిని నర్సరీల్లో పెంచాలని సూచించారు.మున్సిపాలిటీల్లో అందమైన మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేయాలని వనపర్తి లోనే లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఏకో పార్క్ లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ద్వారా మూడు లక్షల మొక్కలు నర్సరీ ద్వారా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పి. ఉమా దేవి, డి.పి. ఒ సురేష్, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.**

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి.**

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 13 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సర్వే చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారని రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి రూ.8,600/- కోట్ల రూపాయలు స్కాలర్షిప్ పెండింగ్ లో ఉందని అన్నారు ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 8,600 /- కోట్లు వెంటనే విడుదల చేయాలని పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్ విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల రూ.1560/- కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు తక్షణమే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారన్నారులేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలిపిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు పేద విద్యార్థుల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ ఫీజు నెంబర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు కొత్త ప్రభుత్వం వచ్చి పది నెలలు అవుతున్న ఉన్న నేటి కూడా విద్యాశాఖ మంత్రిని కేటగించకపోవడం సిగ్గుచేటుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, జిల్లా నాయకులు జమాలుద్దీన్, సాయి చరణ్, రెహమాన్, అఫ్రాజ్, చరణ్, భాను, తదితరులు పాల్గొన్నారు.



# ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 13 (నిజం చెపుతాం)బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఓపయోగ పడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు.సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.పోడు పట్టాల సమస్యలు ఏమున్నాయి అని ఆరా తీయగా పోడు పట్టాలకు గత సంవత్సరం 3214 దరఖాస్తులు చేసుకోగా ఎఫ్.ఆర్.సి ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి జిల్లా కమిటీకి నివేదించగా 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన 2565 ఎఫ్.ఆర్.సి ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎలాటి దరఖాస్తులు పెండింగ్ లో లేవని అటవీ శాఖ అధికారి వివరించారు. వనపర్తి మండలంలోని దత్తయపల్లి నుండి ముందరి తాండా వరకు, అంజనగి తాండా కు సి.సి. రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నే తాండా, దత్తయ పల్లి, దొంతికుంట తాండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



రామగుండం నవంబర్ 13 (నిజం చెపుతాం) పేకాట ఆడుతున్న 09 ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.పరారిలో మరో (02) ఇద్దరురూ 71,690 నగదు,09 సెల్ ఫోన్లు, 04 బైక్ లు స్వాధీనం. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు,ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తులను మరియు 71,690 రూ. లనగదు,09 మొబైల్ ఫోన్లు,నాలుగు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోయినారు.పట్టుబడిన వారి వివరాలు 1.గాండ్ల సంపత్, సన్నాఫ్, మల్లయ్య,35 సంవత్సరాలు. కులం -కాపు, ఆర్/ఓ. సింగారెడ్డిపల్లె.2. గుర్రాల తిరుపతి సన్నాఫ్,గట్టయ్య, 47 సంవత్సరాలు.కులం, తెనుగు. ఆర్/ఓ గుంజపాడుగు.3.మహమ్మద్. జహంగీర్, సన్నాఫ్, హుస్సేన్,39 సంవత్సరాలు. కులం, ముస్లిం, ఆర్/ఓ. చందనపూర్, రామగిరి (ఎమ్).4.బీరుక సమ్మయ్య, సన్నాఫ్.మల్లయ్య, 46 సంవత్సరాలు,కులం, ముదిరాజ్, ఆర్/ఓ. సింగారెడ్డి పల్లె.5.బీరుకా రమేష్, సన్నాఫ్,రాజయ్య. 38 సంవత్సరాలు. కులం, తెనుగు.ఆర్/ఓ. సింగారెడ్డి పల్లె.6.మహమ్మద్ రఫీ, సన్నాఫ్,అంకుష్. 44 సంవత్సరాలు. కులం ముస్లిం, ఆర్/ఓ. తిలక్ నగర్, గోదావరిఖని.7.కాశిరెడ్డి నరసింహులు. సన్నాఫ్,ఆగయ్య. 43 సంవత్సరాలు.కులం, గౌడ్.ఆర్/ఓ .తిలక్ నగర్.గోదావరిఖని.8.తోడేటి రమేష్, సన్నాఫ్, సాయిలు. 30 సంవత్సరాలు. కులం గౌడ్. ఆర్/ఓ. సింగారెడ్డిపల్లె.9.తోడేటి శ్రావణ్, సన్నాఫ్,సాయిలు. 31 సంవత్సరాలు. కులం గౌడ్. ఆర్/ఓ. సింగారెడ్డిపల్లె.పరారిలో ఉన్న వారు..10.ఉదర తిరుపతి, సన్నాఫ్,శంకరయ్య. 34 సంవత్సరాలు. కులం ,తెనుగు. ఆర్/ఓ. గుంజపడుగు.11. కోనాట సత్యనారాయణ, సన్నాఫ్, సత్తయ్య. 32 సంవత్సరాలు,కులం, పూసల. ఆర్/ఓ. సింగారెడ్డిపల్లె.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు,నాలుగు బైక్ లు,సెల్ ఫోన్లు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.

# నిరసన వ్యక్తం చేసిన వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగస్తులు




వేలేరు నవంబర్12 (నిజం న్యూస్ ) హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వికారాబాద్ జిల్లాలో భూసేకరణ కొరకు రైతులతో సమావేశానికి వచ్చిన రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన సంఘటనకు నిరసనగా హనుమకొండ జిల్లా వేలేరు మండలం తహసీల్దార్ హెచ్ కోమి, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా సహాధ్యక్షులు లావుడియా హేమ నాయక్, ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోని వారిని కఠినంగా శిక్షించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్ జి వేణుగోపాల్, మండల ఆర్ఐ సురేందర్, , నరసింహులు, రమేష్, శంకర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు



వేలేరు నవంబర్13 (నిజం న్యూస్ ) హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేలేరు మండల గ్రామ మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో తమ తల్లిదండ్రులు ఎండి రాజ మహమ్మద్, మున్నిషా బేగం, జ్ఞాపకార్థకంగా డప్పు కళాకారులకు 20 డప్పులు పంపిణీ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతిసిగపురం ఇందిర జన్మదిన వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, బాణసంచా టపాసులు కాల్చి పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ శ్రీమతి సింగపురం ఇందిర అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించడంతోపాటు అత్యున్నత పదవులు అధిరోహించి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని మాట్లాడారు. వేలేరు మండల ప్రజలకు నా సేవలు అనునిత్యం ఎప్పటికీ ఉంటాయని అందరికీ అందుబాటులో ఉంటానని మాట్లాడారు. డప్పు కళాకారులు డప్పులు పంపిణీ చేసినందుకుగాను మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ కు డప్పు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొడా ముంతల సంపత్,జుర్రుసంపత్,మాజీ వార్డ్ సభ్యుడు బైరి అనిల్, యువజన నాయకుడు సలీం మాలిక్, దేవేందర్ రెడ్డి, కొలిపాక వెంకటేష్,ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డప్పు కళాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం



గూడూరు ప్రతినిధి నవంబర్ 13 (నిజం చెబుతాం) గూడూరులో టౌన్ కు చెందిన తక్కెళ్ళపల్లి మురళి కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి. 1995. 1996. %బూజ%. బ్యాచ్ తరఫున 16000 వేల రూపాయలు. మురళి వాళ్ళ కూతురుకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నూకల సురేందర్ బోడ ఎల్లయ్య దేశ్ నరేష్ రాయపురం సారయ్య పాల్గొన్నారు

# మానవత్వం పరిమళించిన వేళ...

## మేము కూడా ప్రాణాలు కాపాడగలం

- కురవి మండల ఎస్సై గండ్రాతి సతీష్.
- 4 గంటలు రెస్క్యూ ఆపరేషన్ చేసి లారీ డ్రైవర్లను కాపాడిన కురవి ఎస్.ఐ.
- రాత్రి 10 గంటల సమయం లో మహబూబాబాద్ నుండి బయ్యారం రోడ్ లో ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు.
- తీవ్ర గాయలతో రెండు లారీ లో ఇరుకున్న ఇరు లారీల డ్రైవర్స్.
- గ్యాస్ కట్టర్స్ వల్ల డీజిల్ ట్యాంక్ పగలకుండా ఫైర్ ఇంజన్ రప్పించిన పోలీసులు.

స్టేట్ బ్యూరో, నవంబర్ 13, (నిజం న్యూస్) రాత్రి పది గంటల సమయం, ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్లో ఇరుక్కున్నారు. సమాచారం అందుకున్న కురవి మండల ఎస్సై గండ్రాతి సతీష్ హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి పరిస్థితులను గమనించి ఇద్దరు డ్రైవర్లను సురక్షితంగా నాలుగు గంటల రిస్క్యూ ఆపరేషన్ చేసి వారికి రక్షించిన ఎస్సై గండ్రాతి సతీష్. ఆ డ్రైవర్లను రక్షించాలి అని అనుకున్నప్పుడు గ్యాస్ కట్టర్స్ తప్పనిసరి వాడాల్సిన పరిస్థితి. అయితే పక్కనే డీజిల్ ట్యాంకులు ఉండటం వల్ల ఈ గ్యాస్ కట్టర్స్ వేడికి డీజిల్ ట్యాంకర్లు ఎక్కడ పేలుతాయోనని ముందుగానే ఊహించిన ఎస్సై ముందు జాగ్రత్త చర్యగా ఫైర్ ఇంజన్ తెప్పించి నాలుగు గంటల శ్రమ అనంతరం గ్యాస్ కట్టర్ల ద్వారా క్యాబిన్ ను కట్ చేయించి సురక్షితంగా డ్రైవర్లను తన సిబ్బందితో, స్వహస్తాలతో కిందికి దింపి అంబులెన్స్ ఎక్కించి సురక్షితంగా హాస్పిటల్కు పంపించి వారి ప్రాణాలను కాపాడిన కొరివి మండల సబ్ ఇన్స్పెక్టర్ గుండ్రాతి సతీష్. ప్రమాదం జరిగిన స్థలానికి వెనువెంటనే హుటాహుటిన తన సిబ్బందితో అక్కడికి చేరుకొని నాలుగు గంటల శ్రమ అనంతరం ఇద్దరు లారీ డ్రైవర్లను సురక్షితంగా కాపాడిన కొరవి మండల సబ్ ఇన్స్పెక్టర్ ను ప్రజలు, వాహనదారులు అభినందనల తో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్, పిసి హరిబాబు రమేష్ లు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి.
- అన్ని విభాగాలలో ఆర్ ఓ ఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి.
- జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.
- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి.
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13, (నిజం న్యూస్)ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు.ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదనుఅడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్నిచర్యలుతీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డిఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీకార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జీసీసీ ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. మురళీ నాయక్

గూడూరు ప్రతినిధి నవంబర్ 13 (నిజం చెబుతాం) గూడూరు మండలం, కేంద్రంలో సీతానగరం గ్రామంలో జీసిసి ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అనంతరం:గూడూరు మండలం లైన్ తండలో జీసిసి ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ గారు తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు,ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు



చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారుఈకార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ మండల అధ్యక్షులు, వైస్ మార్కెట్ చైర్మన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు,మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు ,వార్డ్ నెంబర్లు ,కార్యకర్తలు ,అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ఐ ఎన్ టియుసిలోకి భారీగా చేరికలు



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నవంబర్ 13 (నిజం చెబుతాం) మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ స్థలాలలో పనిచేస్తున్న కార్మికులు మరియు స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ గారు సురేష్ గారు మరియు వారి బృందంతో ఐ ఎన్ టి యు సి లోకి చేరటం జరిగింది ఐ ఎన్ టి యు సి కార్మికులకు చేస్తున్న సేవ మరియు వారిపై చూపిస్తున్న ప్రేమకు మంత్రముగ్ధులై అశోక్ గారు వారి బృందంతో మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం చేస్తున్న కృషికి ఆకర్షితులై ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీ జెట్టి శంకర్రావు గారి ఆధ్వర్యంలో ఈరోజు ఐ ఎన్ టి యు సి లో చేరటం జరిగినది అశోక్ గారు మాట్లాడుతూ ఐ ఎన్ టీ యుసి లో చేరటం చాలా సంతోషంగా ఉందని ఐఎన్ టీ యుసి ఏ బాధ్యతలు ఇచ్చినా నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొనటం జరిగింది ఈరోజు ఐ ఎన్ టీ యూ సీ లో చేరిన వారు బాలకృష్ణ, తిరుపతి, రమేష్, తులసిరామ్, ప్రసాద్, రాజేష్, రాకేష్, చారి, శ్రీకాంత్, రాజేశం, క్రాంతి, శశికాంత్, నరేన్, ప్రవీణ్ కుమార్, చంద్రకుమార్, సతీష్, సతీష్ గౌడ్, వంశీ కృష్ణ, రంజిత్ రెడ్డి, మహేష్, శ్యామ్, మధుకర్, ఉపేందర్,కిరణ్ కుమార్, శ్రీనివాస్, పోశం, నారాయణ లు ఉన్నారు

# డోవ్వ్యార్ గ్రామం లో రామధాశి కామదేను బిక్షా కార్యక్రమం




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి నవంబర్ 13( నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం డోవ్వ్యార్ గ్రామంలో బుధవారం నాడు కామారెడ్డి జిల్లా జుక్కల్ ఆశ్రమ పిఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ గోపాల్ గోవింద్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో కామదేను బిక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రామానామ శ్లోకాలను జపిస్తూ భక్త బృందంతో మహారాజ్ గారు గ్రామములో గడప గడపకు తిరిగి బిక్షను స్వీకరించారు.అనంతరం మహారాజ్ గారు హనుమాన్ మందిరము నందు ధర్మ రక్షణ. సంప్రదాయం. గురుంచి ప్రవచనం చేశారు.ఈ కార్యక్రమంలో గురుబంధు భక్తులు గ్రామపెద్దలు పాల్గొన్నారు

# మర్యాద పూర్వకంగా ప్రభుత్వ విప్ అడ్లూరి ని కలిసిన మాల సంఘ సభ్యులు



వెల్గటూర్ నవంబర్ 13(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ మాల సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ని కలిసి ఎస్సీ మాల కమిటీ హాల్ నిర్మాణం కోసం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ విషయం పై ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ గ్రామ యూత్ అధ్యక్షులు కూస వినోద్ ఎస్సీ మాల అధ్యక్షులు పులి ఎల్లయ్య, ఎట్టెం చంద్రయ్య, అలుగునూరి సతీష్, అల్గునూరి మల్లేష్, బోగే ప్రేమ్ సాగర్, బోగే చిన్నయ్య, దమ్మ నలగొండ,గౌరు మధు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర కుటుంబ సర్వే ను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13 ( నిజం న్యూస్ )నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. గ్రామంలోని ఓ ఇంటి దగ్గర జరుగుతున్న సర్వేను ఆమె దగ్గరుండి పరిశీలించారు. కలెక్టర్ సమక్షంలోనే ఎన్యుమ రెటర్ సర్వే ఫారంలో కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేశాడు. సర్వే ఫారంలో ఏమైనా అనుమానాలు వస్తే నివృతి చేసుకుని పూర్తి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక సర్వే ఫారం నింపే వరకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒక సర్వే ఫారం నింపి పూర్తి చేసేవరకు 20 నుంచి 30 నిముషాల సమయం పడుతుందని సర్వే సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ నా కార్యక్రమంలో ఎంపీడీవో వినోద్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**- మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి**



మాడ్గుల నవంబర్ 13(నిజం చెపుతాం):యువత తను ఎంచుకున్న రంగంలో స్వశక్తితో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు కాసోజు విష్ణువర్ధనాచారి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ఆయన ప్రారంభించారు.తాను ఎంచుకున్న రంగంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని మాజీ జెడ్పిటిసి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు తోట చంద్రయ్య యాదవ్,మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మ యాదయ్య,తాజా మాజీ సర్పంచ్ బోజ్జ రమేష్ రెడ్డి, కాసోజు బ్రహ్మాచారి,నరేందర్, కాస వెంకటయ్య, ఉడుతల యాదయ్య,శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికం. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13 ( నిజం న్యూస్) కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, నారాయణపేట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందు నుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీమ్ పేట గ్రామస్తులు వ్యతిరే ఇస్తున్నారని ఆయన అన్నారు. అందులో భాగంగా ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రహారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని అన్నారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజాప్రతినిధిగా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీభావంతెలియజేయడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా బాధితుల తరఫున పాద యాత్ర కూడా చెప్పట్టేందుకు శ్రీకారం చూడితే కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో బలవంతంగా పోలీసులు అడ్డుకోని పోలీసు స్టేషన్ కు తరలించి పాదయాత్రను భంగం చేశారని అన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయే వారి తరఫున పోరాట సమితి నాయకుడి కాల్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి 42 సార్లు మాట్లాడినట్లుగా కాంగ్రెస్ నాయకులు - పోలీసు అధికారులు చెబుతూ, అధికారులపై దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే బుధవారం అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పోలీసులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పనిచేస్తున్నారని, అందుకు నిదర్శనమే అధికారులపై దాడి ఘటనలో ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని మంగళవారం రాత్రి ఢిల్లీలో ముఖ్యమంత్రి చెప్పడం మరుసటి రోజు బుధవారం ఉదయమే 'జీ హుజూర్' అంటూ పోలీసులు ఆచరణలో పెట్టడం వెంట వెంటనే జరిగిపోయాయని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై, ముఖ్యంగా ఫార్మా బాధితుల తరపున ఎప్పటికప్పుడు ప్రజల తరఫున గళం ఎత్తుతున్న పట్నం నరేందర్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని ఫోర్ బ్రదర్స్ నయనా, భయనా బెదిరించివచ్చే ఎన్నికల్లో తమకు ప్రధాన ప్రత్యర్థి గా నరేందర్ రెడ్డి పోటీలో ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడైనా గాని ఏవైనా కంపెనీలు ఏర్పాటు చేయాదలిస్తే, ఆయా కంపెనీల యజమానులే వారికి కావాల్సిన భూములను వారే స్వయంగా రైతులకు నచ్చ చెప్పి వారి పూర్తి ఆమోదంతోనే తమకు కావలసినంత భూములను తీసుకొని ఆయా భూముల్లో కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కానీ కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వమే దగ్గర ఉండి అధికారులతో ఒత్తిడి చేయించి రైతుల నుంచి బలవంతంగా భూములు ఇప్పించేందుకు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు రైతులకు, రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాల్సి అవసరం ఉందని డిమాండ్ చేశారు.

# గత ప్రభుత్వ హయాంలో సీఎం సహాయనిధి చెక్కులు పక్కదారి

**- నియోజవర్గంలోని కొంతమంది బాధితుల ఆరోపణ..**




మాడ్గుల నవంబర్ 13 (నిజం చెపుతాం):నీరు పేదలకు సీఎం సహాయనిధి వరం అని తాజా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పగా చెప్పే పథకం కొందరు బీఆర్ ఎస్ నాయకులు బాధితులకు అందాల్సిన డబ్బులను పక్కదారి పట్టించి లక్షలలో ప్రజా ధనాన్ని కోళ్లగొట్టిన ఘటన మాడ్గుల మండలంలో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది.కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పి ఎ కొందరు బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కై గ్రామాలల్లో కొందరు నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ దావఖానాలో లక్షల రూపాయలు చెల్లించి వైద్యం చేయించుకొని ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి నుండి కొంతమంది బాధితులు గగ్గోలు పడుతుంటే ఇదే అదునుగా భావించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పి ఎ, కొందరు బీఆర్ఎస్ నాయకులు బాధితుల నుండి గతంలో బాధితులు వైద్యం చేయించుకున్న బిల్లులు తీసుకొని సీఎం సహాయ నిది ధ్వారా డబ్బులు ఇప్పిస్తాం అం టు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసి ప్లాన్ తో పేర్లు మార్పిడి చేసి చెక్కులు వారికీ అనుకూలంగా వున్నా వ్యక్తుల పేర్లపై చెక్కులు రాయించి లక్షల రూపాయలు అప్పటి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిఏ దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేట్ వైద్యశాలలో యాజమాన్యం తో సన్నిహితంగా ఉంటు ఎటువంటి వైద్యం చేయించు కోకున్న బిల్లులు తీసుకొని సీఎం సహాయ నిధి డబ్బుల కోసం ఎమ్మెల్యే లెటర్ ప్యాడు తో రెకామండ్ చేయించుకొని సీఎం సహాయనిధి చెక్కులు వారి పేర్లపై మార్పిడి చేసి లక్షలలో నగదును పర్సెంటెజ్ పరంగా పంచుకున్నాట్లు విశ్వాసనియా సమాచారం.మాడ్గుల మండలం కాత్రాంతండా గ్రామ పంచాయతీ కీ చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో హైదరాబాద్ లో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించు కున్నాడు. హైదరాబాదులోని వైద్యశాలలో చికిత్స పొందిన బిల్లులు తీసుకొచ్చి ఓ నాయకుడికి ఇచ్చాడు సీఎం సహాయనిధి అప్లై చేయమని చెప్పగా 20 వేయిల రూపాయలు డిమాండ్ చేసి ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ గా 10 వేయిల రూపాయలు తీసుకున్నారని బాధితుడి కొడుకు ఆరోపిస్తున్నాడు.రెండు సంవత్సరాల నుండి చెక్కు ఇప్పుడు అప్పుడు వస్తుందని రెండు సంవత్సరాలు గడిచిన చెక్కు రావడం లేదని మధ్య వ్యక్తి ని నిలదీయగా సీఎం సహాయ నిధి అప్లై చేయలేదని అసలు విషయం బయట పడింది.ఇవే కాకుండా మాడ్గుల మండలంలో సుమారు ఒక కోటి రూపాయలు నిరుపేదలకు అందాల్సిన చెక్కులను పక్క దారి పట్టించారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.సీఎం సహాయనిధి చెక్కులని పక్కదారి పట్టించి అక్రమాలకు పాల్పడ్డ వారిపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకొని ఈ లాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని బాధితులు పేర్కొన్నారు.అక్రమంగా చెక్కులను డ్రా చేసుకున్న రూపాయలను రికవరీ చేసి తగు న్యాయం చేయాలనీ బాధితులు డిమాండ్ చేశారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో భాగంగా మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

శేరిలింగంపల్లి,నవంబర్ 12 ( నిజం చెపుతాం ):- శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు చేపట్టిన లింకు రోడ్డు పనులను మరియు రాజీవ్ గృహ కల్ప లోని పలు సీసీ రోడ్డు పనులను ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ,పాపిరెడ్డి కాలనీ,రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.దాదాపుగా రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల్లో పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తిలు,కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ శ్రీకళ,వార్డ్ మెంబర్ రాంబాబు,కొయ్యడ లక్ష్మణ్ యాదవ్,వెంకటేశ్వర్లు,లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,సుధారాణి,కుమారి,శశికళ, పద్మిని, కీర్తి,పుష్ప,విశాల్,తిరుపతి రావు, శ్రీను,రెబెక,సునీత తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెకు సిద్ధంకండి....


**- సి.ఐ.టి.యు.జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి**

భద్రాచలంనవంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 7వరోజు ఆకలికేక దీక్షలుగిరిజన కార్మికుల ఏడు రోజులుగా ఆకలి కేక పేరిట ఐటీడీఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వంగానే జిల్లాలోని ఎమ్మెల్యేలు గానీ ఏమాత్రం స్పందించడం లేదని కాబట్టి కార్మికులందరూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని మీ జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ఏడవ రోజు దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఆకలిబాదలు తీర్చండి లేదంటేసమ్మెస్తామని పియంహెచ్చ్ హాస్టల్ వర్కర్స్ నోటీస్ఇచ్చి దీక్షలుచేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యంగా పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు గిరిజన ఎమ్మెల్యేలకు గాను ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశామని వారు సైతం సమస్యపై అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని సిఐటి యు విమర్శించింది. పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. అందుకే సమ్మెకు సిద్ధం చేస్తుంది. అన్ని మండలాల్లో ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కూడగట్టాలని నిర్ణయించింది. పోరాటంలో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు ఆదివాసీ సంఘాలను సైతం మద్దతుగా నిలబెట్టేందుకు సన్నాహాలు చేయాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది 17నెలలపెండిగ్ జీతాలకోసం చేపట్టిన ఆకలికేకదీక్షలు ఐటిడిఏ ఎదుట 7వరోజు కొనసాగాయి.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డ్కెలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)దీక్షలకు నుప్రారంభించిబ్రహ్మాచారిమాట్లారు. 22నెలలుగాను ఐటిడిఏ పిఒగారు6నెలలజీతంఇచ్చారనిఇంకా16నెలలజీతాలురావలసివుంది.గిరిజన కార్మికులు వేతనాలు లేకుండా పస్తులు ఉంటున్నారని మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి విడనాడాలని, వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జూల్కె రెండవ తేదీన ప్రజాభవన్లో ధర్నా చేయడంవల్ల చెక్కులను ఆర్థిక శాఖకు పంపించారని రాష్ట్రవ్యాప్తంగా టీం హెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రావలసిన 12 కోట్ల రూపాయలు, మనజిల్లాకు2.33కోట్లు చెక్కులను జూల్కె రెండవ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండిరగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులకు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు హాస్టల్ వర్కర్ల బాధలు ఎంత మాత్రం పట్టడం లేదని పేర్కొన్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించడం లేదని అందుకని వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతినెలా ఒకటో తారీఖున లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారని, అటువంటిది గిరిజన కార్మికులకు ఇచ్చే పదివేల జీతం కూడా సక్రమంగా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్టుమెంట్లో పెండిరలో పెట్టిన చెక్కులను క్లియరెన్స్ చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిఒ60ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెచేస్తామని తెలిపారు. ఐటిడిఏ కార్యాలయంలో ఇచ్చిన సమ్మె నోటీసులను15 16 తేదీల్లో జిల్లాలో ఉన్న 22 పోస్టుమెట్రిక్ హాస్టల్ వార్డులకు వారితో పాటు భద్రాచలం పాల్వంచ ఇల్లందు ఏ టి డబ్ల్యూ కార్యాలయాల్లో అందజేయాలని నిర్ణయించారు అనంతరం సమ్మెకు వెళ్లాలని సమ్మె జరిగితే విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులకు ఉమ్మడి జిల్లాలో ని ముగ్గురు మంత్రులు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు ఐటీడీఏ అధికారులు బాధ్యత వహించాలని సిఐటియు పెర్కొన్నది.సిఐటియు నాయకులు నాగరాజుతోపాటు దీక్షల్లోహాస్టల్ వర్కర్స్ యూనియన్.నాయకులు ,జయ,తిరుపతమ్మ,,రాజ్యలక్ష్మి, ,శ్రీను,సుభద్ర,కూమారి,వీరి ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్ష స్వీకరణలు...

భద్రాచలం నవంబర్ 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్పమన భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో సుమారు 200 మంది భక్తులు మాల స్వీకరించారు. బుధవారం కావడంతో తెల్లవారుజామున 4:00 గంటల నుండే దీక్ష స్వీకరణ మొదలైంది.అనంతరం 8:30 గంటల నుండి శ్రీ అయ్యప్ప స్వామి వారికి ఆలయ నంబూద్రి అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో ప్రత్యేక అభిషేకం, అలంకరణ అనంతరంభక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసినారు.భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం,ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శివన్ గురు స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్న నిత్యబుధవార అన్నప్రసాద వితరణ లో భాగంగా భద్రాచలం వాస్తవ్యులుఉప్పల శారద మరియు కుటుంబసభ్యులు,కురిచేటి రాజ కుమారి మరియు వారి



కుమారులు,కురిచేటి రామచంద్ర మూర్తి,కురిచేటి శ్రీనివాస్ మరియు కుటుంబసభ్యుల సహకారంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా దాతల ఆధ్వర్యంలో అన్ననైవేద్య కార్యక్రమం నిర్వహించినారు. ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల , రామ మాల స్వీకరించిన సుమారు 1000 మందికి ప్రత్యేకంగా, వివిధ ప్రదేశాల్లో ఉన్న సుమారు 25 మందికి పాకెట్స్ రూపంలో, ప్రాంగణం లో సుమారు 1000 మందికి భక్తుల, యాత్రికులకు అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యుల పాల్గొన్నారు.